క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న నాగేశ్వరరావు తదితరులు

టెక్కలి: మండలంలోని చాకిపల్లి గ్రామంలో ఉన్న త్రినాథ స్వామి ఆలయం అభివృద్ధికి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వర్రావు విరాళం రూ.12 వేల విరాళాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎస్టేట్ మేనేజర్ పిరియా రమేష్, త్రినాథ ఆలయ కమిటీ సభ్యులు ఎం.అప్పన్న, దుర్గారావు, ఆనందరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ కుటుంబానికి ఆపన్నహస్తం

కవిటి: మండలంలోని బల్లిపుట్టుగకు చెందిన బచ్చల శేఖర్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న బొరివంక ఉద్దానం యూత్‌క్లబ్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ మద్దిలి కేశవరావు తన వంతుగా బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. అలాగే ఉద్దానం యూత్ క్లబ్ సేకరించిన రూ.8000 నగదును అందించామని క్లబ్ అధ్యక్షుడు లొట్ల దీనబంధు తెలిపారు. దాతల సాయానికి బల్లిపుట్టుగ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కణితి కుటుంబానికి ధర్మాన సోదరుల పరామర్శ



కణితి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ధర్మాన సోదరులు

కాశీబుగ్గ: మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ బుధవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్వనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తెల్లదోమ నివారణపై అవగాహన

కవిటి: జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో సాగులో ఉన్న కొబ్బరిలో తెల్లదోమ నివారణ విధానాలపై సచివాలయ వ్యవసాయ, ఉద్యానశాఖల సహాయకులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రత్నాల వరప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోంపేట ఏడీఏ పి.జగన్మోహనరావుతో కలిసి కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల ఉద్యోగులకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కవిటి ఉద్యానశాఖ అధికారి పి.మాధవీలత, వ్యవసాయశాఖ అధికారి ఆర్‌ఈసీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురం ఉన్నత పాఠశాలలో 1999వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన కొయ్య షణ్ముఖరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు బుధవారం రూ.48,300లను స్నేహితుడి కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.

'అండగా ఉంటాం'

కంచిలి: మండలంలోని లండపుట్టుగకు చెందిన నీలు బిసాయి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హెల్పింగ్ హ్యాండ్స్, గల్లీ బాయ్స్ టీమ్ సభ్యులు భరోసా ఇచ్చారు. బుధవారం డాక్టర్ టి.వెంకటేశం ఆధ్వర్యంలో తాము విరాళంగా సేకరించిన రూ.15000 నగదు, రేషన్ సరుకులను ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన నీలు బిసాయికి బుధవారం అందించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కణితి సేవలు మరువలేనివి



కణితి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నందిగాం: శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గానికి రెండుసార్లు ఎంపీగా డాక్టర్ కణితి విశ్వనాథం అందించిన సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. ఆయన స్వగ్రామమైన మండలంలోని హరిదాసుపురంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వనాథం సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కణితి హేమాచలం, ఉష, డాక్టర్ కణితి ఉమామహేశ్వరరావు, డాక్టర్ రమ్య, బెండి దివాకర్, కణితి ధనశ్యాం చౌదరి, బొడ్డేపల్లి రమేష్, కణితి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నది మాట తప్పని నైజం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి సీదిరి అప్పలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబుది ప్రజలను వంచించే నైజం అయితే.. మొదటి సారిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి కేవలం మూడున్నరేళ్లగా సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది మాట తప్పని నైజమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. రాజాం గ్రామంలో సర్పంచ్ పిట్ట గీతారాణి అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామకు వెన్నుపోటు పొడిసి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను వంచిస్తూ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇవ్వడమే చంద్రబాబు తీరన్నారు. ఆయన మోసాన్ని గ్రహించిన ప్రజలు గత ఎన్నికల్లో 23 స్థానాలకు పరిమితం చేశారని.. రానున్న ఎన్నికల్లో రెండు లేదా మూడు స్థానాలకు పరిమితం చేయాలని ప్రజలను కోరారు. గతంలో వలంటీర్ల నియామకంపై హేళన చేసిన చంద్రబాబు అధికారంలోకి వస్తే వారిని కొనసాగిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల మీద లేని ప్రేమ ఎన్నికల సమీపిస్తుండడంతో వారిపై ప్రేమపుట్టుకు వస్తోందని.. ఈ కపట ప్రేమను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలన సాగిస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉద్దాన ప్రాంతాన్ని 60 ఏళ్లగా పాలించిన వలస రాజకీయ నాయకులకు రానున్న ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట సుగుణ, కన్వీనర్ తమ్మినాన శాంతారావు, వైస్ సర్పంచ్ బి.రామారావు, గూడ గిరిజ, నాయకులు పిట్ట జోగారావు, లక్ష్మీనారాయణ, పైల అప్పారావు, లండ రామలింగం, గూడ ఈశ్వరరావు, అప్పారావు పాల్గొన్నారు.

అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సోంపేట: చెక్ డ్యాం పనులకు భూమిపూజ చేస్తున్న పిరియా విజయ తదితరులు

సోంపేట: రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని రుషికుడ్డ బీల బట్టి చెక్‌డ్యాం పనులకు ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా సమృద్ధిగా పంటలు పండుతున్నాయని, ఖరీఫ్‌లో అత్యధిక దిగుబడులు రావడంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. చెక్ డ్యాం పనులు పూర్తయితే కంచిలి, సోంపేట మండలాల పరిధిలోని బీల ప్రాంత రైతులకు ఉప్పునీటి బెడద తగ్గుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు తీసుకొచ్చి, గ్రామాల్లోనే సమస్యలను పరిష్కరిస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు, పార్టీ నాయకులు శిలగాన భాస్కరరావు, సంది రాజు, మడ్డు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

ఇచ్ఛాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కొఠారీ గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారావు రాళో, ఏపీ రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- మేఘవరం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మేఘవరం పంచాయతీ పాత మేఘవరం, సూరడవానిపేట, టెంకూరు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ పి.సునీతరెడ్డి, ఎంపీటీసీ ఎస్.రాజారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ, శ్రీరంగం వీరాస్వామి, గొరుసు సవరయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.జోగారావు, గంట ఈశ్వరరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎల్ పోర్టల్‌ను కొనసాగించాలి

టెక్కలి: ఆన్‌లైన్‌లో ఎండీఎల్ (మినరల్ డీలర్స్ లైసెన్స్)ను కొనసాగించాలని ఉత్తరాంధ్ర గ్రానైట్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు టెక్కలి మైన్స్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేస్తూ, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. గత కొద్దిరోజులుగా ఆన్‌లైన్‌లో ఎండీఎల్ పోర్టల్ నిలిపివేయడంతో క్వారీల నుంచి బ్లాకుల తరలింపు, ఫ్యాక్టరీల నుంచి స్లాబుల అమ్మకాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. దీనివలన ప్రభుత్వానికి ఆదాయం నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ పోర్టల్ పునరుద్ధరణ జరిగే వరకు జిల్లాలోని 125 ఫ్యాక్టరీలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్తదానంపై చైతన్యం అవసరం

టెక్కలి: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే విధంగా సామాజిక చైతన్యం రావాల్సిన అవసరం ఉందని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా బుధవారం వైద్య శిబిరంతో పాటు రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానంపై అపోహలు విడాలని సూచించారు. ప్రమాదాలు సంభవించినపుడు క్షతగాత్రులకు రక్తదానం చేయడంతో ప్రాణదానం చేయవచ్చన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తున్న కళాశాలకు చెందిన బ్లడ్ ఫర్ యూ బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత పి.చైతన్య, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన విద్యా కుసుమాలు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. దీంతో విద్యార్థులకు తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్

ప్రథమ సంవత్సరంలో సత్తాచాటిన విద్యార్థులు

విద్యార్థి పేరు	మార్కులు	గ్రూపు	కళాశాల
సోనియా	403	సీఈసీ	గురుకులం (నందిగాం)
డి.పూజిత	449	ఎంపీసీ	కేజీబీవీ (మదనాపురం)
కె.మౌనిక	432	బైపీసీ	ఆదిత్య జూనియర్ కాలేజీ (ఇచ్ఛాపురం)
కొత్త రూపన్సీ	458	ఎంపీసీ	ఎం.తోటూరు ఆదిత్యా జూనియర్ కళాశాల
నెయ్యల చాందిని	458	ఎంపీసీ	ఎం.తోటూరు ఆదిత్యా జూనియర్ కళాశాల
కొండేపు మౌనిక	432	బైపీసీ	ఎం.తోటూరు ఆదిత్యా జూనియర్ కళాశాల
పొందర శ్రీనివాస్ భడిత్యా	426	బైపీసీ	ఎం.తోటూరు ఆదిత్యా జూనియర్ కళాశాల
ఎల్.ప్రమీల	411	బైపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
జె.స్రవంతి	403	బైపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
మనోజ్‌కుమార్	446	ఎంపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
అనంతు పద్మ	419	ఎంపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఎస్.ప్రవీణ్‌కుమార్	412	హెచ్ఈసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఎస్.కార్తీక్	440	ఎంపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
కె.రాజేశ్వరి	406	బైపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
కనిష్క	404	సీఈసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
దుండంగి కుమార్	433	ఎంపీసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
వి.పవన్ కుమార్	434	హెచ్ఈసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
లండ రూపన్సీ	416	బైపీసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఆర్.సంధ్య	398	బైపీసీ	కోటబొమ్మాళి కేజీబీవీ



టెక్కలి: బైపీసీలో 981 మార్కులు సాధించిన కొర్లాపు మీనా కుమారికి స్వీటు తినిపిస్తున్న కుటుంబ సభ్యులు



దూపాన భవ్య (976) ఎంపీసీ



జి.అనిత (966) ఎంపీసీ



నిమ్మన పూజ (986) ఎంపీసీ



టి.దీప్తి (978) బైపీసీ



ఆట్ల అమృత (986) ఎంపీసీ



జుత్తు అమృత (962) బైపీసీ



జుత్తు శీరిష (962) బైపీసీ



డి.ఉషారాణి (892) ఎంఈసీ



కె.మౌనిక 432 (బైపీసీ)



జొన్న పూజిత (449) ఎంపీసీ



నెయ్యల చాందిని (458) ఎంపీసీ

ద్వితీయ సంవత్సరంలో సత్తాచాటిన విద్యార్థులు

విద్యార్థి పేరు	మార్కులు	గ్రూపు	కళాశాల
బొడ్డ రక్షిత	929	ఎంపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ (నందిగాం)
తాడేల భవితశ్రీ	858	బైపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ (నందిగాం)
జెన్నా పూజిత	845	సీఈసీ	గురుకులం (నందిగాం)
బి.లావణ్య	929	ఎంపీసీ	కేజీబీవీ(మదనాపురం)
నిమ్మన పూజ	986	ఎంపీసీ	స్వర్ణభారతి ప్రైవేట్ కాలేజీ (ఇచ్ఛాపురం)
టి.దీప్తి	978	బైపీసీ	స్వర్ణభారతి ప్రైవేట్ కాలేజీ (ఇచ్ఛాపురం)
పప్పల రవితేజ	980	ఎంపీసీ	ఆదిత్య జూనియర్ కాలేజీ (ఇచ్ఛాపురం)
అల్లు నిఖిల	968	ఎంపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ (ఇచ్ఛాపురం)
చిరంజీవి బెహర	967	ఎంపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ (ఇచ్ఛాపురం)
హరి బెహర	960	బైపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ (ఇచ్ఛాపురం)
కల్యాణి	975	బైపీసీ	ఎం.తోటూరు ఆదిత్యా జూనియర్ కళాశాల
కొర్లాపు మీనాకుమారి	981	బైపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
సుస్మిత పండా	979	బైపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
మెట్ట విజయలక్ష్మి	937	సీఈసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
కె.రాజేష్	943	ఎంపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
కె.లావణ్య	920	ఎంపీసీ	టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల
పి.జ్యోతి	955	ఎంపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
కె.లక్ష్మి	944	ఎంపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
పి.లత	955	బైపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
ఎ.సుచిత్ర	915	బైపీసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
ఎం.కల్యాణి	873	సీఈసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
టి.లీలారాణి	800	హెచ్ఈసీ	నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
సిల్లా పద్మాప్రియ	972	ఎంపీసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
బెవర రాజేశ్వరి	944	బైపీసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
టేకి ప్రేమ్ కుమార్	930	బైపీసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
మెట్ట నందిని	819	హెచ్ఈసీ	కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల
బి.శ్వేత	954	బైపీసీ	కోటబొమ్మాళి కేజీబీవీ
జి.మీనా	974	ఎంపీసీ	కోటబొమ్మాళి వంశధార జూనియర్ కళాశాల
పిర్లా మౌనిక	959	బైపీసీ	ఏవిఐఎంఎస్ జూనియర్ కాలేజీ శ్రీకాకుళం
బైనపల్లి నరేష్	972	ఎంపీసీ	యాసెంట్ జూనియర్ కాలేజీ విశాఖపట్నం
ఆట్ల అమృత	986	ఎంపీసీ	సోంపేట ఆదర్శ పాఠశాల
జుత్తు అమృత	962	బైపీసీ	సోంపేట ఆదర్శ పాఠశాల
జుత్తు శీరిష	962	బైపీసీ	సోంపేట ఆదర్శ పాఠశాల
డి.ఉషారాణి	892	ఎంఈసీ	సోంపేట ఆదర్శ పాఠశాల
బి.పద్మ	785	సీఈసీ	సోంపేట ఆదర్శ పాఠశాల
దూపాన భవ్య	976	ఎంపీసీ	సాయి వినీత్ విద్యాసంస్థలు పూండి
జి.అనిత	966	ఎంపీసీ	మందస ప్రభుత్వ జూనియర్ కాలేజీ
తెలుకుల త్రివేణి	932	ఎంపీసీ	మందస ప్రభుత్వ జూనియర్ కాలేజీ
జి.ఠాగూర్	914	ఎంపీసీ	మందస ప్రభుత్వ జూనియర్ కాలేజీ
సీహెచ్ కీర్తన	911	ఎంపీసీ	మందస ప్రభుత్వ జూనియర్ కాలేజీ
ఎస్.దీపిక	940	బైపీసీ	గోవిందపురం జూనియర్ కళాశాల
టి.కిన్నెర	937	ఎంపీసీ	గోవిందపురం జూనియర్ కళాశాల
మొనియా జుదిష్టి	962	ఎంపీసీ	పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల
వజ్జ వెన్నెల	945	బైపీసీ	పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఇప్పలి చామంతి	925	హెచ్ఈసీ	పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల
పి.లత	956	ఎంపీసీ	కేజీబీవీ కంచిలి
టి.అఖిల	955	ఎంపీసీ	కేజీబీవీ కంచిలి
ఎం.కల్యాణి	952	ఎంపీసీ	కేజీబీవీ కంచిలి
బి.పవిత్ర	951	ఎంపీసీ	కేజీబీవీ కంచిలి
సునీత బెహరా	925	ఎంపీసీ	ప్రభుత్వ జూనియర్ కాలేజీ కంచిలి





